

వెల్ఫేర్ అసిస్టెంట్ ఆత్మహత్య

ప్రజాశక్తి-ఏర్పేడు

వెల్ఫేర్ అసిస్టెంట్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏర్పేడు మండలంలో ని కందాడులో చోటుచేసుకుంది. ఏర్పేడు ఎస్ఐ టి.ఇమామ్ హుస్సేన్ బాబా తెలిపిన వివరాల మేరకు..ఏర్పేడు మండలం, కందాడు దళిత వాడకు చెందిన బొంద మునయ్య కుమారుడు బొంద నిరంజన్ (27) గురువారం రాత్రి 10 గంటలకు కుటుంబ కలహాలతో తన స్వగ్రామమైన కందాడులో కర్మ క్రియల మండపం వద్ద ఉరి వేసుకుని చనిపోయాడని, ఈ విషయంగా మతిచెందిన నిరంజన్ తండ్రి మునయ్య ఫిర్యాదు మేరకు ఏర్పేడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మతుడు నిరంజన్ శ్రీకాళహస్తి మండలం గొల్లపల్లి సచివాలయం నందు వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు.

'ఆక్రందన సభ' విజయం

ప్రభుత్వ సబ్సిడీ జమ

- గుజ్జుఫ్యాక్టరీల మెడలు వంచైనా రూ.8 ఇవ్వాలి
- రైతు వ్యతిరేకిగా పూతలపట్టు ఎంఎల్ఎ తీరు
- రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు
- మీడియాతో రైతుసంఘాల నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పూతలపట్టు నియోజకవర్గం కలికిరి మురళీమోహన్ జాగీరు కాదని, మామిడి రైతులు అత్యధికంగా ఉన్నచోట సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కు రైతుసంఘాలకు ఉంటుందని, చంద్రగిరి, చిత్తూరుల్లో మామిడి రైతుల సభ పెట్టుకోండంటూ ఆయన ఉచిత సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదు' అని రైతుసంఘాల నాయకులు ఎ.రామానాయుడు, పి.హేమలత, టి.జనార్ధన్ అన్నారు. సిపిఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ పూతలపట్టు ఎంఎల్ఎ మురళీమోహన్ దళితుల కోసం ఏనాడూ ఉద్యమించిన దాఖలా లేదన్నారు. దళితులు, రైతుల పక్షాన నిలుస్తున్నది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. మామిడి రైతులకు మొత్తం 12రూపాయలు కిలోకు ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వ సబ్సిడీ రూ.4 ఆక్రందన సభ ముందు రోజు విడుదల చేయడమంటే అది రైతుసంఘాల విజయం తప్ప, మురళీమోహన్ భిక్ష కాదన్నారు. ఇంకనూ సింహభాగం పూతలపట్టు నియోజకవర్గంలో 20వేల మంది రైతులకు రూ.8 చొప్పున రూ.146 కోట్లు సత్వరం విడుదల చేయకుంటే

విలేకరుల సమావేశంలో రైతుసంఘాల నాయకులు

ఎంఎల్ఎ కుర్చీని రైతులే లాగేయడం తథ్యమన్నారు. ఎపి రైతుసంఘం తరపున 2018లోనే బంగారుపాల్యంలో మామిడి రైతులు రాస్తారోకో నిర్వహించడం, మొగిలిలో శ్రీని ఫుడ్స్ వద్ద ధర్నాలు నిర్వహించిన ఫలితంగానే అప్పట్లో ప్రభుత్వాలు రూ.2.50 సబ్సిడీ చెల్లించిన చరిత్ర మురళీమోహన్‌కు తెలియకపోవడం అజ్ఞానమన్నారు. నాలుగు నెలలుగా మామిడి రైతులకు బిల్లులు రాక తమ గోడు, ఇబ్బందులు చర్చించుకునేందుకు ప్రభుత్వానికి నివేదించేందుకే ఆక్రందన సభ పెట్టుకుంటే ఎంఎల్ఎ మురళీమోహన్ చులకనగా మాట్లాడటం, అడుగడుగునా సభ .జరగనీకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రైతు వ్యతిరేకిగా ముద్రపడటం ఖాయమన్నారు. ఆక్రందన సభకు ఆహ్వానించేందుకు ఎంఎల్ఎను రావాలని కోరితే ముఖం చాటేయడమంటే భయపడటమేనని, సభ జరగనీకుండా అడ్డుకోవడం, అధికారులతో, ప్రైవేట్ వ్యక్తులతో కుయుక్తులు పన్నడం రాజకీయ విజ్ఞత అనిపించుకోదన్నారు. ప్రభుత్వాన్ని శాసించే గుజ్జు యజమానుల మెడలు వంచడానికి ఐక్య ఉద్యమాలు తప్ప మరోమార్గం లేదన్నారు. 40 ఫ్యాక్టరీలను నియంత్రించలేక 40వేల మంది రైతులకు అన్యాయం చేయడం తగునా అని ప్రశ్నించారు. జులై 22వ తేదీన జడ్‌పి సమావేశంలో రూ.8 ఇవ్వని ఫ్యాక్టరీల భరతం పడతామని బీరాలు పలికిన మాట మరిచిపోయారా అని మండిపడ్డారు. మామిడి రైతులకు సమాధానం చెప్పలేక ఎదురుదాడికి పూనుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.370 కోట్ల బకాయిలను తక్షణం ఇప్పించకపోతే భవిష్యత్‌లో జరగబోయే ఉద్యమాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు రూ.192 కోట్లు మిగులుతాయని, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం అన్నారు. ఎపి పవర్ జేఏసీ సమ్మెకు దిగితే తాము అండగా ఉంటామనానరు. ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట శుక్రవారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు 1999లో జాయిన్ అయితే పాత పెన్షన్ కోసం కమిటీలు వేశారు తప్ప, ఒరిగిందేమీ లేదన్నారు. నిన్నమొన్న గెలిచిన కోట్లకు పడగలెత్తిన ఎంఎల్ఎలకు, ఎంపిలకు రెండు మూడు పెన్షన్లు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. కార్మికవర్గ ప్రయోజనాలకు అనుగుణంగా చట్టాలు మార్చాలన్నారు. పెన్షన్ భిక్ష కాదని, కార్మిక ఉద్యోగుల హక్కు అని అన్నారు. సంస్కరణల పేరుతో ఇష్టానుసారంగా గ్రేడ్2లను డేటా ఎంట్రీ ఆపరేటర్లని రకరకాల పేర్లు, రకరకాల స్కేళ్లలో యాజమాన్యం ప్రైవేటీకరణలో భాగంగా జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత ప్రభుత్వమూ అమలు చేస్తోందన్నారు. తాజాగా అక్టోబర్ 9న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెడ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జయచంద్ర మాట్లాడుతూ గత 25 రోజులుగా హమాలీలు తమ సమస్యలపై రిలే నిరాహారదీక్షలు చేస్తుంటే వాళ్లను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి సృష్టించిన వాటిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని స్ట్రగుల్ కమిటీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. యూనియన్ కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయకపోతే సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు రవికుమార్, శరత్, మురళి, చిరంజీవి, సోము, ప్రకాష్, వెంకటేష్ ఆరోగ్యదాస్, ధర్మ, గుణ తదితరులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ ఎదురు బురదమయం

శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కల్లెక్టరేట్‌లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, తాగు నీటి పైపులు, విద్యుత్, పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు

తీసుకుంటున్నామని పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా, రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్ఈ కష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, ఏఇసిఓఎం సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూరికార్డులు మార్చేశారంటూ...

డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

అడ్డుకున్న తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

తమ పేరుతో ఉన్న భూములను వేరే వారి పేరుతో ఎలా మారుస్తారంటూ బాధితులు పాండురంగయ్య, తల్లి అనసూయమ్మ కుటుంబ సభ్యులతో కలిసి తహశీల్దార్ ఛాంబర్‌లో శుక్రవారం ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్పందించిన సిబ్బంది వెంటనే వారిని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. బాధితురాలి వివరాల మేరకు శ్రీకాళహస్తికి చెందిన పాండురంగయ్య పేరుతో బిఎన్ కండ్రిగ మండలంలోని పల్లమాల రెవెన్యూలో సర్వే నంబర్ 79-3లో ఐదు ఎకరాల భూమి ఉంది. 2020 వరకూ తన తల్లి అనసూయమ్మ పేరుతో ఆన్లైన్‌లో ఉంది. అయితే తమ పేరుతో ఉన్న భూమిని గోవిందమ్మ కుమారుడు రవీంద్రబాబు పేరుతో ఎలా మారుస్తారంటూ వారు వాపోయారు. అయితే ఈ విషయమై తహశీల్దార్ శ్రీదేవిని 'ప్రజాశక్తి' వివరణ కోరగా ఈ భూమికి సంబంధించి రవీంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు అతనికి అనుకూలంగా తీర్పు వచ్చిందని, దీంతో ఆయన పేరుతో ఆన్లైన్‌లో నమోదు చేశామని తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయంలోనే...

రిజిస్ట్రార్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

యువతరంగమా? లేక వివేక్ తరంగమా..: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

వర్సిటీకి సంబంధం లేని వారిని కమిటీల్లో నియమించడం అన్యాయమని, కోఆర్డినేటర్ పదవిని రెగ్యులర్ ఉద్యోగికి కేటాయించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. యువతరంగ్ కార్యక్రమంలో డైరెక్టరేట్ అఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగి వివేక్ చౌదరిపై క్రమశిక్షణ చర్యలు తీస్కోవాలని రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి వినోద్, రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కో ఆర్డినేటర్ గా నియమితులయినా వివేక్ చౌదరి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, యూనివర్సిటీ అధికార కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రంగులు పులుముతున్నాడని తెలిపారు. యువతరంగ్ కార్యక్రమం నిర్వహించే కమిటీల్లో యూనివర్సిటీలో చదివే ఆర్ట్స్, సైన్స్, కామర్స్, పరిశోధక విద్యార్థులకు అవకాశం ఇవ్వకుండా కేవలం బయటవారయిన తన వ్యక్తిగత అనుచరులకు బాధ్యతలు అప్పగించి వర్సిటీని రోడ్ల పాలు చేస్తున్నాడని వాపోయారు. గురువారం రోజున శ్రీనివాస ఆడిటోరియంలో డిఎస్‌డబ్ల్యుసిఎ డైరెక్టర్ ప్రో. బి.వీ మురళీదర్ అనుమతితో నత్యం చేస్తున్న పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు పాట మధ్యలోనే ఆపించి వారిని అవమానానికి గురయ్యేలా ప్రవర్తించడంతో అక్కడే వున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించడంతో వారితో గొడవకు దిగడం సిగ్గుచేటని తెలిపారు. అంతేకాక గురువారం మధ్యాహ్నం మిగిలిన బిర్యానీని అదే రోజు రాత్రి పూట విద్యార్థులకు పెట్టడం నీచమైనా చర్యగా భావించారు. గత సంవత్సరం చదువు పూర్తయినబీటెక్ విద్యార్థికి ప్రధాన బాధ్యతలు అప్పగించి, ఇదేమిటి అని ప్రశ్నించిన లా విద్యార్థి మీద దాడి చేసేలా ఉసిగొల్పడం ఏ మాత్రం సరికాదని, ఇది వరకు అతను చేసిన ప్రోగ్రాములకు పెట్టిన బిల్లులపై విచారణ జరపాలని, ఆయా ఖర్చులు యూనివర్సిటీ వెబ్సైట్ లో ఉంచాలని, కో ఆర్డినేటర్ పదవి నుంచి అతన్ని తప్పించి రెగ్యులర్ ఉద్యోగికి ఆ పదవి కేటాయించాలని తెలిపారు. లేనియడల విద్యార్థులతో కలిసి ఉన్నత విద్యా శాఖ మండలి దష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఎఫ్ఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ వాసు, షేక్ శా, తిప్పే సామీ, ధను, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

చేపల మార్కెట్ రోడ్డు డ్రైనేజీ పనులు పూర్తి చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలోని మధురానగర్ మెయిన్‌రోడ్డులో ఉన్న చేపల మార్కెట్ ఎదురుగా రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులు వర్షాలు పడుతుండడంతో ఇబ్బందిగా ఉందని, మార్కెట్‌కు వచ్చేవారు జారిపడిపోయే పరిస్థితి ఉందని, డ్రైనేజీ పనులను సత్వరం పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండునెలలుగా డ్రైనేజీ పనులు జరుగుతుండటం వల్ల ఒకే రోడ్డులో వాహనాలు నడపడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. కాంట్రాక్టర్ స్పందించి వెంటనే పనులు పూర్తయ్యేలా చూడాలని, పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు చొరవ తీసుకుని పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

మీడియా పాత్ర ఎంతో కీలకం : ఎస్పీ

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ - డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. సీనియర్ జర్నలిస్టుల సేవలను కొనియాడారు.

'అదానీ'కి అడ్డొచ్చాయని..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

" ఆ పక్కా నాదే..ఈ పక్కా నాదే.. తలపైనా ఆకాశం ముక్కా నాదే" అంటూ కార్పొరేట్ పెత్తందారు అదానీ దేశమంతా అల్లుకుపోతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తన స్మార్ట్ మీటర్ల విద్యుత్ పథకానికి చెట్లు అడ్డొచ్చాయంటూ ఏకంగా వాటి తలలే తీయించేస్తున్న పరిస్థితి కనబడుతోంది. వివరాల్లోకి పోతే తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి గ్రామానికి అదానీ విద్యుత్తు లైన్లు లాగే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో తమకు అడ్డొస్తున్నాయని రోడ్డు వెంబడి ఫారెస్టు అధికారులు ఏపుగా పెంచిన చెట్లను ఎక్కడికక్కడ తొలగించేశారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా శ్రీకాళహస్తి ఫారెస్టు అధికారులు అంజూరు నుంచి బోనుపల్లి వరకు పలు రకాల నీడను, గాలిని ఇచ్చే వక్షాలను పెంచారు. అయితే అదానీ కోసమని చెట్లను నరికి వేయడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాభివృద్ధి పనులకు ప్రాధాన్యత : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రతి డివిజన్ లోనూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక 35 వ వార్డు భవాని నగర్ లో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పలు డివిజన్ లలో ఇప్పటికె రోడ్లు వేయడం జరిగిందని, మళ్ళీ 50 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లు, భూగర్భ డ్రైనేజి కాలువలు భవానీ నగర లో నిర్మించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా 50 కోట్ల నిధులతో నగరంలోని పలు డివిజన్ లలో అభివద్ధి పనులను వేగంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన అభివద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. 15 వ ఫైనాన్స్ కమిషన్ నుంచి 30కోట్ల తో చేపట్టిన పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఇంజినీర్ గోమతి, డి. ఈ. ప్రసాద్ పాల్గొన్నారు.

'ఆపరేషన్ స్వర్ణ'తో ఆక్రమణ తొలగింపు: దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ లాంటి సంస్థ డేటా సెంటర్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. జీఎస్టీ తగ్గింపుపై హర్షాతిరేకాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేద వర్గాలకు న్యాయం చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివక్షలు చూపుతూ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. తుడా పరిధిలోని నదీ పరివాహక ప్రాంతాలలో ఆపరేషన్ స్వర్ణ ద్వారా ఆక్రమణలను తొలగించి పర్యాటక అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు.

టిటిడి పరకామణి కేసు 27కి వాయిదా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిటిడి పరకామణి కేసుపై హైకోర్టులో విచారణ శుక్రవారం ప్రారంభమయ్యింది. కౌంటర్ దాఖలు చేయనందుకు ఈవోపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతనెలలో సెప్టెంబర్ 19న కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరిన టిటిడి ఈవో ఇప్పటివరకూ దాఖలు చేయనందుకు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసును ఈనెల 27కు వాయిదా వేశారు. కోర్టు ముందు ఈవో హాజరుకావాలని న్యాయమూర్తి తెలిపారు. లేనిపక్షంలో ఎపి న్యాయవాదుల అసోసియేషన్‌కు 20వేల రూపాయలు జరిమానా చెల్లించాలన్నారు. పూర్తి సమాచారం లేకపోవడం వల్ల కౌంటర్ దాఖలు చేయలేదని, సివిఎస్ఒ సెలవులో ఉనాన్రని టిటిడి తరపున న్యాయవాది తెలిపారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని టిటిడి పేర్కొంది. చివరకు 20వేలు డిపాజిట్ చేయాలని ఆదేశిస్తూ వచ్చే వారం లోపు కౌంటర్ దాఖలు చేయాలని విచారణను వాయిదా వేశారు.

'ఫంక్షన్' ఏదైనా 'పళణి'తో...

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జర్మనీ షెడ్లు, భారీ క్యూలెన్లు, విఐపి గ్యాలరీలు వంటివి ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పించి టిటిడి మన్ననలను పొందారు. ఇదే ఉత్సాహంతో ఒంటిమిట్ట కోదండరామస్వామి ఉత్సవాలకు, టిటిడి బయట ప్రాంతాల్లో నిర్వహించే కల్యాణోత్సవాలకు స్టేజీలు ఏర్పాటు, ఇస్కాన్ టెంపుల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు అవసరమయిన ఏర్పాట్లు, తిరుపతి స్థానిక ఆలయాల్లో ఉత్సవాల సందర్భంగా ఏ అవసరమైన ఏర్పాట్లును అత్యంత నాణ్యవంతంగా 'పళణి' నిర్వహిస్తోంది..

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రతి ఇంట్లో తరుచూ ఏదో ఒక ఫంక్షన్ జరుగుతూనే ఉంటుంది. కార్యక్రమాల నిర్వాహణ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టతరంగా మారుతోంది. కానీ ఎంపిఎల్ టెంట్ హౌస్ (పళణి) ద్వారా సులభతరంగా నిర్వహించవచ్చని ఆ సంస్థ నిర్వహకులు పళని కుమార్ తెలిపారు. తిరుపతి అక్కారాంపల్లిరోడ్డు వద్దనున్న మాధవనగర్ లోని ఆ సంస్థ కార్యాలయం వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాలుగా తిరుపతి, తిరుమల పరిసరాల ప్రాంతాల ప్రజలకు తమ సంస్థ సుపరిచితమన్నారు.

శుభకార్యాలయాలకు అవసరమయ్యే అన్ని రకాల డెకరేషన్ వస్తువులు సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు. పెళ్లిళ్లు, పుట్టినరోజులు, ప్రతి ఇంటిలో జరుపుకునే అన్ని రకాల పంక్షన్ల కు, ఉత్సవాలు, జాతర్లు, దేవుళ్ల వేడుకలకు షామియాన్లు, టెంట్ హౌస్లు. వేదికలు, తాత్కాలిక షెడ్డుల 'నిర్మాణం, జర్మనీ షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తమ సంస్థ ద్వారా రీబేసిక్ అల్యూమినియం షెల్టర్, రెయిన్ ప్రూఫ్ సూపర్ స్ట్రక్చర్, అలంకార వస్త్ర పనులు, తాత్కాలిక డయాస్, చెక్క ప్లాట్ఫారమ్లు, స్టేజీలు, ఎంఎస్ పైప్స్, బారికేడింగ్, కెఫోల్డింగ్, ఐరన్ గ్యాలరీ, తివాచీలు, పెడల్స్, ఫర్నీచర్స్ వంటివి అందిస్తామన్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జర్మనీ షెడ్లు, భారీ క్యూలెన్లు, విఐపి గ్యాలరీలు వంటివి ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పించి టిటిడి మన్ననలను సైతం పొందామన్నారు. ఇదే ఉత్సాహంతో ఒంటిమిట్ట కోదండరామస్వామి ఉత్సవాలకు, టిటిడి బయట ప్రాంతాల్లో నిర్వహించే కల్యాణోత్సవాలకు స్టేజీలు ఏర్పాటు, ఇస్కాన్ టెంపుల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు అవసరమయిన ఏర్పాట్లు, తిరుపతి స్థానిక ఆలయాల్లో ఉత్సవాల సందర్భంగా ఏ అవసరమైన ఏర్పాట్లును అత్యంత నాణ్యవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉ త్తరప్రదేశ్లో ఇటీవల జరిగిన కుంభమేళాలలో సైతం తమ సేవలను అందించడం ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. 2018లో అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ సంస్థ ద్వారా శుభకార్యాలయాలకు అవసరమైన వేదికలు తయారీలకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగ్గట్టు ఆకర్షణీయమైన, సరికొత్త సాంకేతికతతో కూడిన పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు.శుభకార్యాలు చేసే ప్రతి ఒక్కరు తమ సేవలను (పరికరాలు) వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



వివరాలకు 8886678301 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

రూ.126 కోట్లతో పనులకు మంత్రివర్గ ఆమోదం

ఫలించిన ఎమ్మెల్యే నాని కృషి

ప్రజాశక్తి -చంద్రగిరి: నీవా బ్రాంచి కెనాల్ ద్వారా చంద్రగిరి మండలం నారావారిపల్లె సమీపంలోని మూలపల్లి చెరువుకు హంద్రీ-నీవా జలాలు రానున్నాయి. రూ.126 కోట్లతో ప్రతిపాదించిన ఈ పనులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 'అన్నమయ్య జిల్లా కేవీపల్లెలోని అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు తాగునీటి అవసరాలకు నిర్మించిన నీవా బ్రాంచి కెనాల్ పాకాల మండలం మీదుగా వెళుతోంది. ఇక్కడి నుంచి మూలపల్లి చెరువుకు హంద్రీ -నీవా నీటిని తరలించి సాగు, తాగునీటి అవసరాలు తీర్చుస్తానని గత ఎన్నికల్లో పులివర్తి నాని హామీ ఇచ్చారు. ఆ ప్రకారం నీవా బ్రాంచి కెనాల్ నుంచి మూలపల్లి చెరువుకు, తర్వాత మరో నాలుగు చెరువులకు, ఆపై కళ్యాణి డ్యామ్‌కు నీటిని చేర్చేలా రూ.126.06 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాలువ వెంబడి 1154 ఎకరాలకు సాగు నీరు కళ్యాణి డ్యామ్ ద్వారా తిరుమల, తిరుపతికి తాగునీరు అందుతుంది. ఈ ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఎమ్మెల్యే నాని పలుమార్లు కలిశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఈ పనులకు ఆమోదం తెలిపారు. దీంతో నాని కృషి ఫలించింది.

గవాయ్‌పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో వెంకటగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ నాయకులు పి రవి మాట్లాడుతూ అక్టోబర్ ఏడో తేదీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి టౌన్ అధ్యక్షుడు కండలపల్లి మని యూత్ లీడర్ వెంకీ , లంక రవి అడ్రోడు పెంచలయ్య శీను, ఎంఆర్‌పిఎస్ నాయకులు, దళితులు, 200 మంది పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : సుప్రీంకోర్టు జడ్జి గవాయ్‌పై దాడి హేయమైన చర్యని దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి దేవదాస్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జిపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ, సాయినాథ్, కిరణ్ కుమార్, నవీన్ , సాయి, పెంచలయ్య, గురవయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ శుక్రవారం తొట్టంబేడు మండలం తహశీల్దారు భారతికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు న్యాయమూర్తి పై దాడి జరగడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, వెంకట ముని, బాలు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌కెరియాజ్ మాట్లాడుతూ ఈ దాడి ప్రజాస్వామ్యం పై దాడిగా పేర్కొని, మతోన్మాద శక్తుల జాగ్రత్త లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దళితులపై దాడులు అరికట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శులు డమయ్య, ప్రభాకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ సుధాకర్ రావు, డి రఘు, ఎస్‌కెరియాజ్ బాషా, జె భాస్కర్, వి చంద్రయ్య, ఎస్‌కెబీర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం ఎస్‌బిఆర్ పురం పంచాయతీ పరిధిలో సర్పంచ్ మణి రాజు ఆధ్వర్యంలో నిర్మించిన చెత్త నుంచి సంపద, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతుకు పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువులు అవసరమని, చెత్త సేకరించి సంపద సృష్టించి వాటిని ఎరువుల ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు, మహిళ చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న, వడమాల పేట మహిళ అధ్యక్షురాలు, మాజీ అధ్యక్షులు జానా వెంకటయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి సిసి రోడ్డు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణ లోని స్థానిక పుత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే క్వార్టర్స్ లో నాగాలమ్మ ఆలయానికి పుత్తూరు పట్టణానికి చెందిన కంచి(శ్రీనివాసులు శెట్టి కుమారుడు శ్రీకాంత్, జయశ్రీ, ఈషన్ హర్షిత ఈషన్ లోకేష్. కుటుంబ సభ్యులు, దాతలు ఆధ్వర్యంలో సుమారు రూ.30 వేల వ్యయంతో అమ్మవారి ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సిసి రోడ్డును ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

గురుకులం పరిశీలన

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బిఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, వంట గదులను పరిశీలించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం ఆరోగ్యంపై అవసరమైన వసతులు, పాఠశాల ఆవరణలో పారిశుధ్యం తదితర విషయాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయుడుపేట ఎఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బందిలి సాయి ప్రసన్నకుమార్, టిడిపి నాయకులు అవధానం సుధీర్, పరసా రాజా, నాయకులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ దిలీప్‌కుమార్

బాలికల వసతి గృహం తనిఖీ

ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని సిద్ధవరం ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంను కోట ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ వసతి గృహంలో పారిశుధ్యం, నీటి సరఫరా, గదుల శుభ్రత, టాయిలెట్ వసతులు మెయింటెనెన్స్ చేస్తున్నారని ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ తెలిపారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో అన్ని సక్రమంగా ఉండడంతో ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్ హాస్టల్ వార్డెన్ టి.ఉష ను అభినందించారు. ఎంపిడిఓ తో పాటు కోట పంచాయతీ కార్యదర్శి నెలవల రాజశేఖర్,శానిటేషన్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్ ఉష ఉన్నారు.

పశు వైద్యశాల భవనం కూల్చివేత

-అడ్డుకున్న రెవెన్యూ అధికారులు
- నాడు పూర్వీకుల స్థలం విరాళం
- నేడు వారసులు స్థలం కబ్జాకు యత్నం

ప్రజాశక్తి -రామచంద్రపురం: 2004లో తిరుపతి ఎంపీ డాక్టర్ ఎన్ వెంకటస్వామి నిధులతో తిరుపతి -పచ్చికాలం ప్రధాన రహదారి పక్కనున్న బోడిరెడ్డి ధర్మ సత్రం (చలివేంద్రం) స్థలంలో ఏర్పాటు చేసిన ఉప పశు వైద్యశాల భవనాన్ని భవనం కూల్చివేసేందుకు యత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన బోడి రెడ్డి పూర్వం పాదచారులు సేద తీరేందుకు, దాహార్తి తీర్చుకునేందుకు బోడి రెడ్డి పేరున ప్రధాన రహదారి పక్కన ధర్మ సత్రం, చలివేంద్రం ఏర్పాటు చేశాడు. అప్పటినుండి ధర్మ సత్రం, చలివేంద్రాన్ని బోడి రెడ్డి కుమారుడు సిద్ధ ముని రెడ్డి నిర్వహించేవాడు. 2004లో ఉప పశు వైద్యశాల నిర్మించేందుకు సిద్ధముని రెడ్డి ధర్మ సత్రం ఆవరణలో అంగీకరించి నిర్మాణాన్ని చేపట్టారు. ఆ భవనంలో కొంతకాలం రాస్ సంస్థ ఉపయోగించుకుంది. అనంతరం గోపాలమిత్ర పేరుతో పశువైద్యశాలను నిర్వహించారు. గత ఐదేళ్ల గా ఆ భవనం నిరుపయోగంగా ఉంది. ఆ భవనం నిరుపయోగంగా వుండడం చూసి ప్రధాన రహదారిలో ఉన్న ఆ స్థలం ఉండడంతో మంచి రేటుకు అమ్ముకోవచ్చని సిద్ధ ముని రెడ్డికి చెందిన కొంతమంది వారసులు ఉప పశు వైద్యశాల భవనాన్ని సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసు కోకుండా భవనాన్ని కూల్చేసి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించాడు. శుక్రవారం ఉదయం ఎక్స్కవేటర్‌తో ఉప పశు వైద్యశాల భవనాన్ని కూల్చి వేస్తుండగా గ్రామస్తులు కొంత మంది రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

పశువైద్యశాల భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేతను అడ్డుకుని, ప్రభుత్వ భవనం కూల్చివేతకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో కూల్చివేతను ఆపివేశారు.

సర్వేయర్ సునీతకు నివాళులు

ప్రజాశక్తి -తిరుపతి: నాగలాపురం మండల సర్వేయర్ సునీత బయట కొడియం బేడీ వద్ద గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉపాధ్యాయ నగర్‌లోని ఆమె భౌతికకాయానికి సర్వే అధికారులు, ఉద్యోగులు శుక్రవారం నివాళులు అర్పించారు. ప్రభుత్వం తరపున రూ.25 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారులతో పాటు జిల్లా సర్వే యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం హాజరయ్యి వారికి నివాళులర్పించారు.

'మా సిటీ సైరో క్రాకర్స్' లో సరసమైన ధరలకే టపాకాయలు..

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: 'మా సిటీ సైరో కాకర్స్'లో సరసమైన ధరలకే టపాకాయలు లభ్యమవుతాయని ఆ సంస్థ నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి తెలిపారు. శెట్టిపల్లి - మంగళం రోడ్‌లోని ఆ షో రూమ్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మంగళం రోడ్డులో శ్రీవారి పాదాల చెంత టపాకాయలు 'మా సిటీ క్రాకర్స్'లో విక్రయిస్తున్నారు. టపా కాయల దుకాణం ఏర్పాటు చేసినప్పటి నుంచి 16 సంవత్సరాలుగా అందరి మన్ననలు పొందుతూ తిరుపతి, తిరుపతి చుట్టుపక్క ప్రాంతాల వారికి టపాకాయలను సరమైన ధరలకు, మన్నికైన నాణ్యత పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా టపాకాయలను విక్రయిస్తున్నామన్నారు. మనకు దీపావళి ఒక సంవత్సరంలో 2 రోజులు మాత్రమే అని, మన సంతోషం కోసం తమిళనాడు రాష్ట్రంలోని శివకాశీ ప్రాంతంలోని పేద ప్రజలు మనకోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి సంవత్సరమంతా టపాసుల తయారీలో పాల్గొని మనకు దీపావళి నాటికి సరికొత్తగా అందచందాలతో టపాసులు అందిస్తున్నారన్నారు. సరికొత్త వెరైటీలతో ప్రతి సంవత్సరం మన కుటుంబ సభ్యుల ఆనందం కోసం టపాకాయలు తయారు చేస్తున్నారని, శివకాశి, పరిసర ప్రాంతాలలో కార్మికులందరూ ఈ టపాకాయలు తయారు చేయడం కోసం శ్రమిస్తున్నారన్నారు. వీరి శ్రమని గుర్తించి ఈ టపాకాయలు మరింత ఎక్కువుగా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పడాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా తమ దుకాణంలో కారు పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. షాపు దగ్గర నాణ్యత, జాగ్రత్త లు పాటి స్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరుతున్నామన్నారు. 9494855311 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి: సిఐటియు

మాట్లాడుతున్న మెలుగు రమేష్

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లింపు లో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు మెలుగు రమేష్ కోరారు. మండల సిఐటియు కార్యా లయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 13 మంది పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వారికి అందాల్సిన పిఎఫ్ అందించకపోవడం అన్యాయమని, గత ప్రభుత్వంలో నెలకొన్న పరిస్థితే కూటమి ప్రభుత్వంలోనూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లింపును ప్రభుత్వం కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తమకు జీతాలు సక్ర మంగా అందక ఇబ్బందులకు గురు వుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ఆరోగ్య కేంద్రం నిర్వాహక కమిటీ మౌనంగా వుండడం అన్యాయమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు అందించి ప్రతి నెలా సక్రమంగా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ మండల కార్యదర్శి విజయ్ భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కె కృష్ణయ్య పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- చంద్రగిరి : బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటి డెమో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముంగిలి పట్టు గ్రామ సమాఖ్యా సమావేశం సభ్యులకు సేవ్ ది గర్ల్ చైల్డ్ పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సంరక్షణను అందరూ బాధ్యతగా తీసుకొని భావితరాల వారికి ఆడబిడ్డను అందించేలా చూడాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నారన్నారు. లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడితే వారికి శిక్ష లుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర, ఇతర సభ్యులు ఆశ కార్యకర్త నాగరాజమ్మ పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సిపిఆర్ శిక్షణ, అవగాహన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కోశాధికారి జివి సుబ్బారావు, దేవస్థానం ఎడ్యుకేషన్ విభాగపు అధ్యక్షులు సి శివకుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు ఎమ్ ఉమాముద్దుబాలలు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై సిపిఆర్ ఎలా ఏ పరిస్థితుల్లో, ఎంతసేపు చేయాలి అన్న విషయం డాక్టర్ ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: గుండెపోటు నుంచి మనిషి ప్రాణాలను కాపాడే సిపిఆర్ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, ఎంజీ ఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ సూచించారు. సిపిఆర్ విధానంపై శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా పలు ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎస్వీయూలో అలరిస్తున్న యువతరంగ్ -2025

- నేటితో ముగింపు - విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యువతరంగ్ - 2025 కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగుతోంది. మూడు రోజులుగా వేడుకగా సాగిన ఈ కార్యక్రమం శనివారం ముగియ నుంది. మూడు రోజులుగా న్విహించిన సంగీత, నృత్య, సాంస్కృతిక పోటీల్లో విజేతలను శనివారం బహుమతులతో సత్కరిస్తారు. మూడు రోజులపాటు ఎస్వీ యూనివర్సిటీలో యువత రంగ్ - 2025 కార్యక్రమం పండుగ వాతా వరణంలో సాగింది. యూనివర్సిటీలోని విద్యార్థులతో పాటు అనుబంధ కాలేజీలు, తిరుపతి నగరంలోని విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యూనివర్సిటీలో కళా ప్రదర్శనలతో సందడి చేశారు. యువతరంగ్ - 2025తో ఎస్వీ యూనివర్సిటీలో సాంస్కృతిక శోభ వెల్లి విరిసింది. ఈ కార్యక్రమాలను స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి వి మురళీధర్, కల్చర్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రంజిత్ కుమార్, స్వరూప్, డాక్టర్ ఉదయ్, రాజశేఖర్, ప్రసన్న, న్యాయ నిర్ణీతలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలలో ఇండియన్ గ్రూప్ సాంగ్, వెస్ట్రన్ గ్రూప్ సాంగ్, వెస్ట్రన్ సోలో ఇన్స్ట్రుమెంటల్, ఇండియన్ క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, ట్రైబల్ డాన్స్ తోపాటు వక్తృత్వం, చర్చాగోష్టి, స్పాట్ పెయింటింగ్, కార్టునింగ్ వంటి పోటీలు నిర్వహించారు.

ఆతిథ్యం అదరహో

ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిర్ణేతలకు గొప్ప ఆతిథ్యం కల్పించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన, వైద్య, రవాణా సదుపాయాలు కల్పించారు. నోరూరించే వంటకాలను ప్రత్యేకంగా వండించి వడ్డించారు. శనివారం మిమిక్రీ, మైమ్, స్కిట్, ఏకాంకిక, ఫోక్ ఆర్కెస్ట్రా, క్రియేటివ్ కొరియోగ్రఫీ, క్విజ్, క్లే మోడలింగ్, రంగోళీ వంటి పోటీలు నిర్వహిస్తారు.

నేడు ఎస్వీయూకు మంత్రి

యువతరంగ్ - 2025 సమాపనోత్సవానికి రాష్ట్ర యువజన క్రీడా రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాను న్నారు. తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కంచర్ల శ్రీకాంత్ గౌరవ అతిథిగా హాజరు కానున్నారు. ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు పాల్గొంటారు. సాంస్కృతిక పోటీల్లో విజేతలను ఈ సందర్భంగా వీరు సత్కరిస్తారు.

డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్న యమరాల్ట్స్ విద్యార్థులు

నేడు యువతరంగ్ - 2025 సమాపనోత్సవం

మూడు రోజులుగా ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యువతరంగ్ - 2025 కార్యక్రమం శనివారం ముగియనుంది. ఇందుకు సంబంధించిన సమాపనోత్సవం శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీనివాసా ఆడిటోరియంలో ప్రారంభం కానుంది. యువతరంగ్ - 2025 లో భాగంగా చేపట్టిన వివిధ సాంస్కృతిక పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తారు.

మౌలిక వసతులు కల్పించాలి

బొజ్జనర్తం ఎస్‌టి కాలనీ వాసుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న బొజ్జనర్తం ఎస్‌టి కాలనీ వాసులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తమ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మున్సిపాల్టీ పరిధిలోని 27 వ వార్డు బొజ్జనర్తం ఎస్‌టి కాలనీ వాసులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వైనందయ్య మాట్లాడుతూ బొజ్జనర్తం ఎస్‌టీకాలనీలో తాగునీటి వసతి, సిమెంట్ రోడ్లు, పారిశుధ్యం లేవని పేర్కొన్నారు. గతంలో అనేక గ్రామ సభలలో కమిషనర్‌కు పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా యానాదుల బతుకులు మారలేదన్నారు. ముఖ్యంగా డ్రైనేజ్‌లు పూడిక తియ్యలేక దుర్గంధం వెదజల్లు తోందని దీని వల్ల దోమలు, రాత్రి వేళల్లో టైఫాయిడ్, డెంగీ, విష జ్వరాలు వచ్చే ప్రమాదం వుందన ఆందో ళన వ్యక్తం చేశారు. వీధుల్లో వర్షం వస్తే గుంతలు గుంతలు మారు తు న్నా యని వెళ్లాలంటే భయాందో ళనకు గురవుతున్నా రన్నారు. బొజ్జనర్తం ఎస్‌టి యానాది కాలనీ వారు కమిషనర్ మౌలిక వసతులు కల్పించాలని, లేని పక్షంలో దళిత, గిరిజన సంఘాలు, వామ పక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎం గంగాధరం, యన్ వెంకటేశు, చెంగల్ రా యులు, రామయ్య పాల్గొన్నారు.

బలిజ సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

బాధితుడికి ఆర్థిక సాయం చేస్తున్న దాత

ప్రజాశక్తి-నాయుడుపేట: క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక బాధపడుతున్న ఓ వ్యక్తికి బలిజ సేవా ఫౌండేషన్ సభ్యులు ఓజిలి మండలానికి చెందిన పుల్ల శ్రీకాంత్‌కు కేన్సర్ వైద్య ఖర్చులకు నిమిత్తం 13 వేల ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఎలాంటి విరాళాలు ఆశించకుండా ఎంతోమంది అభాగ్యులకు ఆర్థికంగా సహాయపడుతూ వారి కుటుంబాలకు తామున్నామంటూ భరోసా ఇస్తున్న బలిజ సేవ ఫౌండేషన్ (బి ఎస్ ఎఫ్) ద్వారా నాయుడుపేట బలిజ సంఘం ప్రెసిడెంట్ పగడాల శివ ప్రదీప్ ఆధ్వర్యంలో బలిజ సంఘం సహాయ కార్యదర్శి హంస పృథ్వి చంద్ సహకారంతో ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోహన్, రాజబాబు, నాయుడుపేట పోలేరమ్మ గుడి చైర్మన్ నాన్నబాల సుబ్బారావు, సురేంద్ర, హరిబాబు, శివ, కిరణ్, అరుణ్ పాల్గొన్నారు.

పొలం ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి

కలెక్టర్‌కు యానాదుల సంక్షేమ సంఘం వినతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: గిరిజన మహిళకు చెందిన పొలాన్ని ఆక్రమించుకుని దౌర్జన్యా నికి పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం నాయకులు తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జునరావు మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ మండలం కనమనం బేడు గ్రామ సర్వేనెంబర్ 259/1 లో 02.00 ఎకరాల పొలం బాధితురాలు తుపాకుల మంగమ్మ పేరుపై వుందని, ఈ భూమిని బిఎన్‌కండ్రిగ మండలానికి చెందిన సముద్రాల రవి నాయుడు, జలగం సంధ్యారాణి ఆక్రమించుకొని గిరిజన మహిళపై దౌర్జన్యం చేస్తున్నారని న్యాయం చేయాలని తహశీల్దారు కార్యాలయానికి వెళ్లిన గిరిజన మహిళకు న్యాయం చేయలేదని కలెక్టర్ పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అత్తూరు చెంగల్రాయులు, మాజీ డివిఎంసి నెంబర్ మోపూరు అడవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రాములమ్మ, ఉపాధ్యక్షురాలు పనబాకుల లక్ష్మి, నాయకులు త్రిపురంజపల్లి శీనయ్య, తుపాకుల రమేష్, మంగమ్మ, రామచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం

నడివీధి గంగమ్మకు పూజలు చేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం గ్రామ పంచాయతీలో నడివీధి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట జరిగి 41 రోజులు (మండల కాలం)పూర్తయిన సందర్భంగా శుక్రవారం స్థానిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతర మహోత్సవాన్ని నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారికి అంబళ్లు పోసి, పాల పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -చంద్రగిరి : అక్టోబర్ 17అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ డిస్టిక్ సెలక్షన్స్ స్థానిక బాలుర హైస్కూలులో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిహెచ్‌ఎస్ చంద్రగిరి హెచ్‌ఎం ఎం శారద, గర్ల్స్ హై స్కూల్ చంద్రగిరి వెంకటరమణారెడ్డి , స్కూల్ గేమ్స్ సెక్రటరీ కిషోర్ కుమారం, భార్గవి, వ్యాయామ ఉపాధ్యాయులు మదనమోహన్, నజీమా , పూర్ణ శరిశ్చంద్ర ,అపర్ణ, శ్రీమన్నారాయణ, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -కోట :

మానవతా సేవలో భాగంగా, ఎంవిరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట మండలం చెందోడు పంచాయతీ పరిధిలోని విద్యానగర్ ప్రాంతంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఈ నెల 24వ తేదీ గురువారం, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నామని ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ రక్తదాన శిబిరం, కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు, స్వర్గీయ ముప్పవరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం వెంకటేశ్వరరావు 18వ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్నారు. ఆయన జీవితమంతా విద్య, సేవ, మానవతకు అంకితమైందని, ఆయన చూపిన సేవా మార్గంలో ముందుకు సాగడం ప్రతి మనిషి బాధ్యత అని లీలా మోహన్ కృష్ణ పేర్కొన్నారు.

యూరియా కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-వాకాడు: వాకాడు మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి దీప రైతులకు యూరియా కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు యూరియా కార్డు కలిగి ఉండాలని ఈ కార్డు ద్వారా రైతుకు మూడు విడతలుగా యూరియాను పొందవచ్చునని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఈ కార్డును కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, నీటి సంఘ అధ్యక్షులు కృష్టారెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామీ అమ్మవార్లకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాపరెడ్డి శుక్రవారం పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ వస్త్రాలను పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ ప్రమీలమ్మ ఏఈఓ మోహన్ కు అందించారు. దీపావళి పర్వదినం నాడు పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించాల్సిందిగా కోరారు.

డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : అమరావతి క్వాంటమ్ హ్యాకథాన్-2025 పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ స్థానం సాధించి విజేతలుగా నిలిచారు. 160 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను శుక్రవారం ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు అభినందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి- వాకాడు: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వాకాడు ఆర్‌టిసి డిపో ఎదుట ఎన్ఎంయు ఆధ్వర్యంలో వాకాడు ఏపీఎస్‌ఆర్టీసీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహిం చారు. కార్మికులు మాట్లాడుతూ డిపో మేనేజర్ వ్యవహార శైలి సరిగాలేదని కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులస్తులకు ప్రాధాన్య ఇస్తున్నారని, కార్మికులపై నోరు పారేసుకోవడం దురుసుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఎమ్మెల్యే, ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవటం లేదని ఇలాగే వ్యవహరిస్తే ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రూరల్ మండ లంలోని ఆంజనేయపురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన పల్లి గ్రామ యువకులు నవీన్, పవన్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. చేతికి అందించివచ్చిన కుమారులను కోల్పోవడం అత్యంత బాధాకరమని మధుసూదన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నవీన్, పవన్ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్ చెంచయ్య నాయుడు, చెలికం నాగరాజు రెడ్డి, సట్టు నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు వేడుకగా హథీరాం బావాజీ బర్సీ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల శ్రీవారికి అత్యంత ప్రియమైన భక్తుడిగా పేరుందిన శ్రీ స్వామి హథీరాం బావాజీ బర్సి సందర్భంగా తిరుపతి గాంధీ రోడ్డు మార్గంలోని మఠంలో శనివారం అత్యంత ఘనంగా భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ హాథీరాం బావాజీ మహాసంఘ్ అధ్యక్షులు అమనాయక్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హథీరాం బావాజీ జీవ సమాధి అయిన రోజున బర్సీ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆదివారం తిరుమలలోని మఠం నుండి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉన్న బావాజీ జీవ సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి 14 రాష్ట్రాల నుండి పీఠాధిపతులు వస్తున్నారని, దాదాపు రెండువేల మంది బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా సత్సంగ్ నిర్వహించి ఆశీర్వచనాలు స్వీకరిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అడ్ హక్ కమిటీ కో కన్వీనర్ ఎస్ఎన్ కష్ణా నాయక్, గణేష్ దాస్ మహారాజ్, రమేష్, ఈశ్వర్ నాయక్, విఠల్ మహారాజ్, ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

రేపు జనవరి నెల దర్శన కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల: 2026 జనవరి నెలకు సంబంధించి టీటీడీ వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు విడుదల చేసింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లకు సంబంధించిన జనవరి నెల కోటాను అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు అక్టోబర్ 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. 23న ఆర్జిత సేవా టికెట్ల విడుదల చేయనున్నారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు విడుదల చేయ నుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయ నుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి(నేషనల్ క్యాడెట్ కార్ప్స్) అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలరాజు చంద్రమౌళి అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో ఎన్‌సిసి ఎంపికలో భాగంగా శుక్రవారం ఎంపికైన 28 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ఎన్‌సిసిలో శిక్షణ పొందిన విద్యార్థులుకు క్యాడెట్స్ ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ సిఆర్‌పిఎఫ్ , బిఎస్‌ఎఫ్, పోలీసు శాఖలో అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్‌సిసి ద్వారా సామాజిక సేవ, జాతీయ భావం, నాయకత్వ లక్షణా లు అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి కెప్టెన్ ఎం శ్రీనివాసులు, 29 ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన సుబేదార్ ఎస్ కే సింగ్, సుబేదార్ పీ చిరంజీవి పాల్గొన్నారు.

NAIDUPET MUNICIPALITY
(Paper Publication)

1ST Call Tender Notice No. . NIT No . 009/MGF/ Or any Other Grants /2025-26/AE-NPT-NMC and NIT No . 010/15FC/2023-24/AE-NPT-NMC, Dated: 06-10-2025 Commissioner, Naidupeta Municipality has invited tenders for 2 (Two) Works vide Tender Notice Roc. No. 26/ NPT/ 15th FC 2023-24 and Municipal General Funds or Any Other Grants, Dated: 17.10.2025

Bid Document Downloading Start Date :18.10.2025 From 10.00 AM
Bid Document Downloading End Date :01.11.2025 Upto 04.00 PM
Last Date & Time for Receipt of Bids : 01.11.2025 Upto 5.00 PM
Technical bid opening date and time :01.11.2025 After 5.30 PM

Further details can be seen at `e` Procurement Market place and Office Notice Board @ http:// tender. eprocurement. gov.in
Phone No : 9440117859

Sd/- **SK.FAZULULLA,**
Municipal Commissioner
Naidupeta Municipality.

పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -చంద్రగిరి : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణానికి పరిశీలన

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో పాపానాయుడు పేటలో నుంచి వెళ్లేందుకు ట్రాఫిక్ సమస్య ఉన్నందు వల్ల గతంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో పాపానాయుడుపేట గ్రామస్తుల సహకారంతో వెలుపల నుండి గ్రావెల్ బైపాస్ మార్గాన్ని నిర్మించారు. అయితే ఇటీవల ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఈవో రామచంద్రారెడ్డి కలిసి ఆలయానికి వెళ్లే బైపాస్ మార్గానికి తారు రోడ్డు వేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కి అర్జీ ఇవ్వడంతో స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఆలయ బైపాస్ మార్గాన్ని శుక్రవారం పరిశీలించారు. త్వరలో నూతన రోడ్డును నిర్మిస్తామని ఆర్ అండ్ బి సూపర్ అండ్ ఆఫ్ ఇంజినీర్ రాజ నాయక్ తెలిపారు. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు, ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

భవన నిర్మాణాలకు భూమి పూజ

ప్రజాశక్తి - చంద్రగిరి: కైలాస ధామం వద్ద నిర్వహించిన వివిధ భవన నిర్మాణాలకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. వెయిటింగ్ హాల్ భవనానికి రిటైర్డ్ టీచర్స్ పిచ్చి జనార్ధన్ రెడ్డి, విశాలాక్షి దంపతులు పూజ చేశారు. పరిపాలన భవనానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగరాజ నాయుడు, శ్రీదేవి దంపతులు, రిటైర్డ్ హిందీ పండిట్ వెంకటరెడ్డి సుశీలమ్మ దంపతులు పూజలు చేవారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో చంద్రగిరి పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న కైలాస ధామంకు నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. ఏప్రిల్ లో కైలాస ధామంకు కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి భూమి పూజ చేశారు. కైలాస ధామం నిర్మాణానికి దాతలు సుమారు 35 లక్షల రూపాయలు విరాళాలు ప్రకటించారు. అందులో భాగంగా వివిధ భవన నిర్మాణాలు చేపట్టారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతామోహన్

జీఎస్‌టీ దేనిపై తగ్గింది?: మాజీ ఎంపీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జీఎస్‌టీ ఏ మేరకు తగ్గిందో ప్రభుత్వాలే చెప్పాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకులు చింతామోహన్ ప్రశ్నించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కర్నూలులో ప్రధాన మంత్రి మోడీ సభ నిర్వహించారని, ఈ సభకు15 కోట్లు రూపాయలు ఖర్చు చేశారని ఇది ప్రజాధనం వృథా చేసినట్లే కదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చాలా బలహీనంగా వుందని 15 కోట్ల రూపాయలు ప్రజల డబ్బు ఖర్చు చేయడం అన్యాయమన్నారు. జీఎస్టీ పై మరిన్ని సభలు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం జీవోలు విడుదల చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారన్నారు. జీఎస్టీ తగ్గిందని అంటారు. ఇడ్లీపై రేటు తగ్గిందా? టీ కాఫీల పై రేట్లు తగ్గిందా? బస్ చార్జీలు తగ్గిందా? పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించారా? సామాన్య ప్రజలు కొనుగోలు చేసే సరుకుల రేట్లు తగ్గిందా? అని ప్రశ్నించారు. కోటీశ్వరులు వాడే కార్లు రేట్లు తగ్గించారన్నారు. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్ షిప్ అంటాడని ఇది పేదలకు ఎలాంటి ప్రయోజనం ఇస్తుందో చెప్పాలన్నారు. 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలనలో పూర్తిగా విఫలమయ్యాడని 11 ఏళ్లు ప్రధానిగా మోడీ సైతం పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. దీన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శాంతి యాదవ్, తేజోవతి, ముని శోభ, సమీఉల్లా, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ విజయవంతం చేయండి..

ప్రజాశక్తి -వెంకటగిరి: కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయాలని వైసిపి వెంకటగిరి నియోజక వర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలన్న కూటమి ప్రభుత్వం విధానానికి నిరసనగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ కరపత్రాన్ని వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ హయాంలో విద్య వైద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ కళాశాలలను సీఎం చంద్ర బాబు తనవారికి అప్పజెప్పేం దుకు పిపిపి విధానం తీసుకువచ్చారని విమర్శిం చారు. దీన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును మించిన అబద్ధాకోరులు దేశంలో మరొకరు లేరని దుయ్యబట్టారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి: పీడీఎస్‌వో

ప్రజాశక్తి - క్యాంపస్ : 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఇటీవల ప్రతిపాదించిన లెర్నింగ్ ఔట్‌కమ్ బేస్డ్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ (ఎల్‌ఓసిఎఫ్) ముసాయిదా ఉన్నత విద్యా రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోందని, దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌వో నాయకులు కోరారు. తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్‌వో) ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా మహాసభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న పిడిఎస్‌ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సురేష్ మాట్లాడుతూ "యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఇటీవల ప్రతిపాదించిన లెర్నింగ్ ఔట్‌కమ్ బేస్డ్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ (ఎల్‌ఓసిఎఫ్) ముసాయిదా ఉన్నత విద్యా రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోందన్నారు. ఇది విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై నేరుగా దాడి చేసే చర్య అని, ఏం బోధించాలి, ఎలా బోధించాలి, ఏ అంశాలపై పరిశోధన చేయాలి అన్నవి ఆయా యూనివర్సిటీల నిర్ణయం కావాలన్నారు. కానీ ఈ ముసాయిదా విద్యార్థులను పరిమిత వ్యవస్థలో బంధించి, విమర్శనాత్మక ఆలోచనను నశింపజేస్తోందన్నారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ముసాయి దాను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఎస్వీ యూనివర్సిటీ డాక్టరు డి.గోవిందులు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ఎన్‌ఇపి ద్వారా విద్యను పూర్తిగా కార్పొరేటీకరించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం, విద్యను ప్రైవేటీకరణ దిశగా నెట్టివేస్తున్నారన్నారు. మరోవైపు నిరుద్యోగంతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ సమయంలో విద్య, ఉపాధి, వైద్యం అందరికీ హక్కుగా లభించేలా పోరాటమే మార్గమని పిలుపు నిచ్చారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మోహన్‌దాస్ ప్రసంగించారు. మహాసభలో వి. దేవేంద్రను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, ఆర్. ఆష్‌ను కార్యదర్శిగా ఎన్నుకోగా, సభ్యులు గా స్రవంతి, బాలాజీ, పవన్, ఇమ్మాన్యుయేల్, అజయ్ పిడిఎస్.ఓ తిరుపతి జిల్లా కమిటీ ఏర్పడింది. జిల్లా విద్యా రంగ సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు. అంతకు ముందు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఉపయోగకరమైన భూమిని స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాలాయపల్లి: పదిమందికి ఉపయోగ పడే భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మండలంలోని జయంపు గ్రామస్థులు, సీఐటీయూ నాయకురాలు ఎన్ స్వరూపారాణి శుక్రవారం తహశీల్దారు విజయలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని జయంపు గ్రామం లో పొదలకూరు వెంకటేశ్వర్లు నాయుడు, పండ్లూరు కృష్ణారెడ్డి ల దారి సమస్య నెలకొని ఉన్న భూమి రెవెన్యూ రికార్డు ల పరంగా గ్రామాకంఠం గా ఉండడం వల్ల పది మందికి ఉపయోగపడే లా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బోర్డు లు పెట్టాలన్నారు.

శ్రీకృష్ణదేవరాయలకు నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతిని బలిజ సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు శివయ్య అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీకృష్ణదేవరాయల వారు పరిపాలనలో రత్నాలను రాశులుగా పోసి అమ్మారన్నారు. ఎన్నో చెరువులను తవ్వించిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో పి గోపి రాయల్, కొడగంటి రమేష్, కృష్ణయ్య, కేశవులు, కృష్ణ, మునెయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'ప్రతి ఊర్లో గుడి, బడి నిర్మించాలి'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

భారతదేశ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఊర్లో గుడి, బడి నిత్యం ఆవశ్యమని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి వెల్లడించారు. స్థానిక సూరపరాజుపల్లిలోరామాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేశారు. రామాలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. విజయేంద్ర సరస్వతి స్వామి వాళ్ళ బందానికి ఆలయ ధర్మకర్త సురపురాజు శివరామరాజు, కేటీ రామరాజులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహా కుంభాభిషేక కార్యక్రమంలో సురపరాజ శివరామరాజు, కొండూరు తులసీరామరాజు కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, శివరాజు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కథల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి- పలమనేరు:

మలిశెట్టి సీతారామ్ స్మారకార్థం ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఔత్సాహిక రచయితల నుండి కథలు ఆహ్వానిస్తున్నామని, బహుమతి పొందిన కథలతో పాటు మరికొన్ని ఎంపిక చేసిన ఉత్తమ కథలతో 'కథా ప్రపంచం 2025' పుస్తకం ప్రచురిస్తారని మలిశెట్టి సీతారామ్ స్మారక ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు మలిశెట్టి శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీ ఎంపిక చేసిన ఇద్దరు సాహితీవేత్తల్లో ఒకరికి మలిశెట్టి సీతారామ్ స్మారక జీవన సాఫల్య సాహితీ పురస్కారం-2025, మరొకరికి మలిశెట్టి సీతారామ్ స్మారక వార్షిక సాహితీ పురస్కారం అందిస్తారని తెలిపారు.